జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 3 | మార్చి | 2026 | పేజీలు : 5



## ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక
# కార్యాచరణ అమలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
పిల్లల సంక్షేమ పర్యవేక్షణకు గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని
విజయవంతంగా అమలు చేయాలి
బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన
ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వం అమలు చేయబోయే వివిధ పథకాలను వివరించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశ పెడుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు

## సర్వాయి పాపన్న ఆశయాలను
# నెరవేర్చాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో
పాల్గొన్న అదనపు కలెక్టర్



## మున్సిపాలిటీలో
# భారీ స్కాం

15నుండి 20 కోట్లు పైనే
15 నుండి 20మంది పై వేటు పడే అవకాశం
కాంట్రాక్టు ఉద్యోగుల చేతివాటం
అందరూ కలిసి మున్సిపాలిటీని దోచుకోవడమే లక్ష్యం




**సత్తుపల్లి మార్చి02(ప్రజా జ్యోతి)**
సత్తుపల్లి మున్సిపాలిటీలో రోజురోజుకీ విచ్చలవిడిగా లంచాలతో పెరిగిపోతుండటంతో, విపరీతమైన కంప్లైంట్ లు అధికారులకు వెళ్ళటంతో, గత మూడు రోజుల క్రితం ఏసీబీ అధికారులు మున్సిపాలిటీలో తనిఖీలు నిర్వహించినారు. ముఖ్యంగా రెవిన్యూ డిపార్ట్మెంట్, షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలు, ఇంటి పన్నులు, టాప్ బిల్స్, వాటర్ ప్లాంట్ పర్మిషన్లు వంటి వాటిపై ప్రభుత్వానికి కట్టేది కొంత అయినా, వాటిపై ఎక్కువగా వసూలు చేయటం, ఏదో ఒక వంక చూపించి వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకోవడం

# ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు

వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా గ్రామసభలో చర్చ జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ తీసుకుందని అన్నారు. వైద్య శాఖ, రోడ్డు భద్రత, మహిళా సంక్షేమం, యువజన క్రీడా శాఖ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.వైద్య శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహణ,గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పన,ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు దృష్టిలో ఉంచుకొని రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా, తల్లితండ్రులు, సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకోవడం, పిల్లలందరూ చదువుకునేలా చూడటం, పిల్లలకు మంచి పోషకాహారం అందేలా చూడటం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాఠశాలల వద్ద కోతుల సమస్య పరిష్కరించడం కోసం దశల వారీగా సోలార్ ఫెన్సింగ్ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయాలని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు చాలా కీలకమని, పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడవద్దని, బయట ఇచ్చే చాక్లెట్, చిరు తిండ్లను పిల్లలు తినకుండా అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం గ్రామసభలో పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన ప్రజల వివరాలు ప్రదర్శించి, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంపిడివో రమాదేవి,తహసీల్దార్ రమాదేవి,ముష్టికుంట గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్కె సైదులు, ఎఇఒ త్రివేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో భారీ స్కాం

తట్టుకోలేని సత్తుపల్లి ప్రజలు ఏసీబీ అధికారులకు సమాచారం అందించారు. రంగం లోకి దిగిన అధికారులు రికార్డుల తనిఖీలు ప్రారంభించారు. ఈ స్కాం 20 కోట్లు పైనే ఉండటంతో మున్సిపాలిటీ సిబ్బంది అంతా, మెయిన్ డిపార్ట్మెంట్లు ఇరుక్కునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఒక ప్రైవేటు వ్యక్తి దివ్యాంగుడు ఇష్టానుసారంగా మున్సిపాలిటీని దండుకున్నట్లు సమాచారం. అనిషా అధికారులు వీరిపై ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. సత్తుపల్లి పట్టణంలో 53 ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లు ఉండగా, వాటికి తగినట్లు కాకుండా నామినల్ గా బిల్లు తీసుకున్నారని, వారి దగ్గర నుంచి చేతివాటంగా డబ్బులు వసూలు చేశారని, మున్సిపాలిటీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతూ ఉంటున్నా, అధికారులు నిమ్మక నీరెత్తినట్లు చూస్తున్నారని వినికిడి. ప్రజా ప్రతినిధులు కాంట్రాక్ట్ ఉద్యోగం చేసే వాళ్ళని తొలగిస్తేనే, సత్తుపల్లి మున్సిపాలిటీ బాగుపడుతుందని, అవినీతి ఉన్న ప్రతి ఉద్యోగిని సర్వీసు నుండి రిమూవ్ చేస్తేనే,ఇంకొకరు ఈ పని చేయటానికి కూడా భయపడే పరిస్థితి రావచ్చు. సత్తుపల్లి కి మంచి పేరు కావాలంటే వాళ్ళని ఉద్యోగం ఉండే రిమూవ్ చేయాలి. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రెండు సంవత్సరాలకు ఒకసారి ట్రాన్సఫర్ చేస్తేనే ఈ అరాచకాలు ఆగే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వపరంగా ఏ ఉద్యోగి నైనా రెండు సంవత్సరాలకు మించి ఉంచకూడదు. ఉంచితే ఇలాగే స్కామ్స్ జరుగుతాయి. ఎన్ని కోట్లు స్కాం జరుగుతున్న అధికారులు ఇప్పటివరకే తెలుసుకో పోవటం చాలా విడ్డూరంగా ఉంది. ఒకే ఉద్యోగి 10 సంవత్సరాలు స్థిరంగా చేయటంలో ఏమి జరుగుతుందో, ఎలా సంపాదించాడో ఎసిబి అధికారులు తేల్చాల్సి ఉంది

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ఏప్రిల్ -02

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తహశీల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు. కూసుమంచి మండలంలో ఇక నుంచి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకుంటే ఆ వివరాలు సర్వేయర్ కు కూడా వెళ్తుందని అన్నారు. రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు.

## ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక -గ్రామ సభలు

### తమ సమస్యలు విన్నవించుకున్న ప్రజలు

వేంసూరు ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి

వేంసూరు మండలం లో గ్రామ సభలు అట్టహాసంగా జరిగాయి తమ సమస్యలు విన్నవించుకోటాని ప్రజలు భారీగా హాజరైనారు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా జరిగిన గ్రామసభలో గ్రామానికి సంబదించిన అనేక విషయాలు మీద సలహాలు సందేహాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి చర్చించటం జరిగింది

ఇంత గొప్పగా విజయవంతం చేసినందుకు గ్రామప్రజలకు పెద్దలకు. వార్డ్ మెంబర్స్ కు అధికార్లకు గ్రామపంచాయతీ సిబ్బందికి అందరికి పేరు పేరునా సర్పంచ్లు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు

## కూసుమంచి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ విజయవంతం

పాలేరు ఆర్.సి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రత్యేక గ్రామసభ కూసుమంచి సర్పంచ్ కొండా కృష్ణవేణి మహిపాల్ అధ్యక్షతన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూపారిశుద్ధ్యం గ్రామం నందు ఉన్న 24 ప్రభుత్వ కార్యాలయాలు, పల్లె ప్రకృతి వనం తులసి లేక్ పార్క్ ఖమ్మం ఆర్ సూర్యాపేట మరియు కూసుమంచి ఆర్ నేలకొండపల్లి ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్త, పిచ్చి మొక్కలు, మట్టి కుప్పలు తొలగింపు అలాగే గ్రామ అంతర్గత రహదారులు మరియు సైడ్ డ్రైన్ నందు మురుగు తొలగించడం జరిగింది. దోమల నివారణ కొరకు అలాగే సైడ్ కాలువలను నందు వారానికి ఒక్కసారి కిమోపాస్ ద్రావణం స్ప్రేయింగ్ చేయడం బ్లీచింగ్ చల్లించడం అలాగే ఫాగింగ్ చేయడం జరుగుతుంది అని ఆమె తెలిపారు.ఇందిరా మహిళా శక్తి ఇందిరా మహిళా శక్తి ద్వారా ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలను అందివ్వడం జరిగింది. అలాగే గ్రామం నందు ఉన్న నాలుగు గ్రామ సమైక్య సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు భవనాలు మంజూరుగృహ జ్యోతిగృహ జ్యోతి ద్వారా గ్రామం నందు రేషన్ కార్డు కలిగియుండి 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడుతున్న ప్రతి ఒక్క కుటుంబానికి 1 రూపాయ కట్టకుండా ఉచిత విద్యుత్తు అందివ్వడం జరుగుతుంది.ఇందిరమ్మ ఇండ్లుకూసుమంచి గ్రామం నందు మొదటి విడతగా 59 మంజూరు చేయగా అందులో 1 టెక్నికల్ ఇష్యూ వల్ల పెండింగ్ లో ఉన్నది. 53 ఇందిరమ్మ ఇల్లు వివిధ దశల్లో ప్రభుత్వం నుండి సహాయం అందడం జరిగింది.చేయూత చేయూత ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బోధకాలు, చేనేత సంబంధించిన చేయూత పింఛన్లు అందివ్వడం జరుగుతుంది. గ్రామం నందు ఇంకా కొంతమంది చేయూత పెన్షన్ కోసం ఎదురు చూడటం జరుగుతుంది. వారికి సీఎం రేవంత్ రెడ్డి గారు ఇటీవలే జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుంది. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అప్లికేషన్ ఇవ్వగలరు...రైతు భరోసా రైతు భరోసా ద్వారా మన గ్రామం నందు ఉన్న రైతులకు వరి కింటాకు 500 బోనస్ అందివ్వడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే 1 ఎకరం వరకు రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. మిగిలిన రైతులకు 45 రోజులలో వారి ఖాతాల్లో మొత్తం జమ చేయడం జరుగుతుంది. సన్న చిన్నకారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ లో భా ఇంప్లిమెంట్స్, పవర్ స్ప్రేలు, డ్రోన్ లు అందివ్వడం జరుగుతుంది.యువ వికాసంయువ వికాసం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యతో పాటు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సచిందర్ వ్యవసాయ ఉప సంచాలకులు హైదరాబాద్,ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి రాయల వీరాస్వామి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్ర రావు, పశు వైద్యశాల డాక్టర్ నీలకాంత్, పంచాయతీ కార్యదర్శి రాళ్లబండి నీరజ ఉపసర్పంచ్ చెన్న వెంకటరమణ, పాలకవర్గ సభ్యులు కొక్కిరేణి రామనాథం రావుల ఉమా, మంద నవ్య, చెరుకుపల్లి వీరయ్య, అంతోటి వెంకన్న, గుండా ఉపేందర్ రెడ్డి, అర్వపల్లి ఉపేందర్ గౌడ్ వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన లింగాల





**చింతకాని ఏప్రిల్ 02ప్రజాజ్యోతి ప్రతినిధి:**

ఈ రోజు చింతకాని మండలం చిన్న మండవ మరియు బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన జడ్పీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ లింగాల.కమల్ రాజు .చిన్న మండవ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పర్సగాని.వీరబాబు మాతృమూర్తి మరణించినందున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి వారికి నివాళులు అర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన డోకుపర్తి.క్రిష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.బోనకల్లు మండలం రావినూతల గ్రామానికి చెందిన అజ్మీరా.సుక్యా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన దొండపాటి.స్వామి ప్రమాదవశాత్తూ మరణించారు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంతెన.రమేష్ బొడ్డు.వెంకట రామయ్య వంకాయలపాటి లచ్చయ్య బండి రామారావు



లాయర్ లక్ష్మి నారాయణ కిషోర్ రావినూతల మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ నాయకులు ముదావత్ సైదానాయక్ షేక్ సైదా6 తదితర నాయకులు పాల్గొన్నారు.

# మోకాళ్ళు లేదా తుంటి నొప్పితో బాధ బాధపడుతున్న రోగులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం

## యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్స

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సలలో 10 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ కి చెందిన ప్రముఖ కీలు మార్పిడి శస్త్రచికిత్స అర్ధరోస్కోపీ మరియు ట్రామా నిపుణులు డా.అభిషేక్ బర్లీ మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ఖమ్మం ప్రాంతం నుండి పి సురోచనా , టీ దేవచ్చుమ్మ విపరీతమైన మోకాళ్ళ నొప్పితో మరియు బి రాజు తుంటి నొప్పితో బాధపడుతు యశోద హాస్పిటల్ సోమాజిగూడ కి రావడం జరిగిందని వారికి సర్జికల్ ప్రొఫైల్ చేసిన తర్వాత అధునిక సదుపాయలతో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించమని తెలిపారు . ఒక్కసారి మోకాళ్ళు లేదా తుంటి మార్పిడి చేయించుకుంటే సుమారుగా 30 సంవత్సరాలు వరకు మళ్లీ ఆపరేషన్ తో పని లేకుండా ఉంటుందన్నారు . ఒక నెల వరకు ఫిజియోథెరపీ చేపించుకోవాలని సూచించారు . బాడీ ఫిట్నెస్ ను బట్టి ఒకేసారి రెండు మోకాళ్ళకు ఒకసారి ఆపరేషన్ చేయొచ్చని పేర్కొన్నారు . చాలామంది ఆపరేషన్ ఫెయిల్ అయిద్దామో దాని వల్లన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని భయపడతారు అలాంటి అపోహలు ఏమి పడద్దని ఆపరేషన్ చేసిన తర్వాత 24 గంటల్లో లేచి నడవచ్చని అన్నారు . ఆపరేషన్ చేయించుకున్న వారు కన్సేషన్ డాక్టర్ కొరకు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మం చుట్టుపక్క పరిసరాల ప్రాంత వాసులకు ప్రతి నెల మొదటి గురువారం ఎమ్మెస్ (ఆర్థో) డాక్టర్ అందుబాటులో ఉంటారని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో డా మోకాళ్ళు లేదా తుంటి నొప్పితో బాధ బాధపడుతున్న వారికి అతి తక్కువ ఖర్చుతో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో రోబోటిక్ కీలు మార్పిడి శాస్త్ర చికిత్స ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సలలో 10 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ కి చెందిన ప్రముఖ కీలు మార్పిడి శస్త్రచికిత్స అర్ధరోస్కోపీ మరియు ట్రామా నిపుణులు డా.అభిషేక్ బర్లీ మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ఖమ్మం ప్రాంతం నుండి పి సురోచనా , టీ దేవచ్చుమ్మ విపరీతమైన మోకాళ్ళ నొప్పితో మరియు బి రాజు తుంటి నొప్పితో బాధపడుతు యశోద హాస్పిటల్ సోమాజిగూడ కి రావడం జరిగిందని సర్జికల్ ప్రొఫైల్ చేసిన తర్వాత అధునిక సదుపాయలతో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించమని తెలిపారు . ఒక్కసారి మోకాళ్ళు లేదా తుంటి మార్పిడి చేయించుకుంటే సుమారుగా 30 సంవత్సరాలు వరకు మళ్లీ ఆపరేషన్ తో పని లేకుండా ఉంటుందన్నారు . ఒక నెల వరకు ఫిజియోథెరపీ చేపించుకోవాలని సూచించారు . బాడీ ఫిట్నెస్ ను బట్టి ఒకేసారి రెండు మోకాళ్ళకు ఒకసారి ఆపరేషన్ చేయొచ్చని పేర్కొన్నారు . చాలామంది ఆపరేషన్ ఫెయిల్ అయిద్దామో దాని వల్లన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని భయపడతారు అలాంటి అపోహలు ఏమి పడద్దని ఆపరేషన్ చేసిన తర్వాత 24 గంటల్లో లేచి నడవచ్చని అన్నారు . ఆపరేషన్ చేయించుకున్న కన్సేషన్ డాక్టర్ కొరకు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మం చుట్టుపక్క పరిసరాల ప్రాంత వాసులకు ప్రతి నెల మొదటి గురువారం ఎమ్మెస్ (ఆర్థో) డాక్టర్ అందుబాటులో ఉంటారని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో డా . జి విక్రమ్ కుమార్ , శ్రీధర్ రావు , బాల కృష్ణ , నవీన్ , నాగార్జున పాల్గొన్నారు .. జి విక్రమ్ కుమార్ , శ్రీధర్ రావు , బాల కృష్ణ ,నవీన్ , నాగార్జున పాల్గొన్నారు .




# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**చింతకాని ఏప్రిల్ 02ప్రజాజ్యోతి ప్రతినిధి :(**

పభుత్వ పథకాలును సద్వినియోగం చేసుకోండి అనినాగులవంచ సర్పంచ్ నారగానిరాంబాయి,మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటివెంకటేశ్వరరావుఅన్నారు.నాగులవంచ గ్రామ రైతు వేదికలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది.

సభనుఉద్దేశించి ప్రజాప్రభుత్వం బాధ్యతలుస్వీకరించిరెండుసంవత్సరాల్లో మూడు నెలలు పూర్తయింది. ఆర్థిక సవాళ్లు అధిగమిస్తూ గత పాలకులు తప్పిదాలను సరిచేస్తూ సంక్షేమ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా మన ప్రభుత్వం పని చేస్తుంది. మేము పాలు కులం కాదు సేవకులం అనే నినాదంతోమహాలక్ష్మి పథకం. ఉచిత బస్సు సౌకర్యం. 500 కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత, ఆరోగ్యశ్రీ. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారత వంటి పథకాలు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం,ప్రజా ప్రభుత్వం సేవా భావంతో పనిచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ బుద్దే చిరంజీవి, జిపిఒలు ఉద్దండు, జాన్ పాషా, ఉప సర్పంచ్ అంబటి శరత్, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం,గ్రామ వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, నారగాని శ్రీనివాసరావు, అంబటి శాంతయ్య,ఆలస్యం రవి, వంకాయలపాటి లచ్చయ్య,తోటకూరి వెంకటనరసయ్య,కోలేటి నాగేశ్వరరావు,గార్లపాటి కాంతారావు,కోలేటి పెద్ద బ్రహ్మయ్య, పడిశాల ఆనందరావు,ఆలస్యం శ్రీను,

అబాల వెంకన్న, కదిమళ్ళ రామారావు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి వేణు, సూపర్వేజర్ కృష్ణరావు, సొసైటీ సీఈవో శ్రీనివాసరావు, హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వరరావు,అంగన్వాడీ టీచర్స్,ఐకెపి సభ్యులు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,వివిధ రాజకీయ పార్టీనాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భారత్ ఆటో టెక్ లో ఉద్యోగ అవకాశాలు

## జిల్లా ఉపాధి అధికారి ఎన్ మాధవి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా లోని నిరుద్యోగ యువకులకు తెలియచేయునది ఏమనగా, "భారత్ ఆటో టెక్ " ఖమ్మం , సత్తుపల్లి , మధిర నందు పనిచేయుటకు మొత్తం(26) ఖాళీలకు గాను ఉద్యోగాలు కల్పించేందుకు ఉపాధి కల్పనా శాఖా, ఖమ్మం ఆద్వర్యంలో ఈ నేల 04-04 -2026 శనివారం జాబ్ మేళ, భరత్ ఆటో టెక్ (ఆపే ఆటో షోరూం ), బిసైడ్ శ్రీ శ్రీ సర్కిల్ , వైరా రోడ్ , గోపాలపురం , ఖమ్మం నందు నిర్వహించబడుతుంది. కావున ఈ సదావకాశాన్ని 20 నుండి 32 సంవత్సరముల గల నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాని, ఈ నెంబర్ కి ఫోన్ చేయవలసిందిగా 7036902902 జిల్లా ఉపాధికల్పనశాఖాధికారి ఎన్.మాధవి తెలియజేశారు.

# ప్రజాపిర్యాదులపై జవాబుదారిగా ఉండాలి.

### సమస్యల పరిష్కారం కొరకు పాలకవర్గం పని చేయాలి.
### సీపీఐ(ఎం)నెత కొండెబోయిన నాగేశ్వరరావు.



కారేపల్లి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి: ప్రజాపాలన 99 రోజుల ప్రజాప్రణాళిక గ్రామసభలలో వచ్చిన ప్రజాపిర్యాదులపై పంచాయతీ పాలకవర్గం జవాబుదారిగా ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు కోరారు.గురువారం సింగరేణి మండల కేంద్రం కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పంచాయతీలో సమస్యల పరిష్కారం కోసంపాలకవర్గం కలిసి పనిచేసి ప్రజామన్నలను పోందాలని సూచించారు. సింగరేణి గ్రామంలో సర్వేనెంబర్ 38 కబ్జాకి గురికాకుండా హద్దులు నిర్ణయించాలని, బీసీ హాస్టల్ ఎస్ఎం హాస్టల్ కు సొంత భవనం నిర్మాణం చేపట్టాలని, కారేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని ఏర్పాటు చేయాలని, బస్టాండ్ బస్ షెల్టర్ ఏర్పాటు తో పాటు నిర్మాణం పూర్తయిన ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.కస్తూరిబా,మోడల్ స్కూల్, ప్రైమరీ స్కూల్, గవర్నమెంట్ హాస్పటల్ వంటి ప్రభుత్వ కార్యాలయాలు వర్షాలకు మునకకు గురవుతున్నాయని వాటికి గుట్టకిందగుంపు గుట్ట వద్ద గోదాం నిర్మాణం సందర్భంగా తీసే మట్టిని వినియోగించాలని సూచించారు. గత ప్రజా పాలన గ్రామసభలో 400 మంది ఇందిరమ్మ ఇల్లు అర్హులుగా గుర్తించారని వారిలో కేవలం 75 మందికి మాత్రమే ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఎల్ 2, ఎల్ 3 మిగిలిన లబ్ధిదారులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రైల్వే లైన్ కోసం ఇండ్లు, భూములు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారం అందించేలా చూడాలన్నారు. కోతులు వీధికుక్కలు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. సింగరేణి కోల్ మైన్స్ సంస్థ నుండి సింగరేణి పంచాయతీకి అభివృద్ధి నిధులు తీసుకువచ్చేలా పాలకమండలి కృషి జరపాలని కోరారు. హిందూ దళిత స్మశాన వాటిక హద్దులు నిర్ణయించాలని, వేసవికాలం ప్రారంభమైనందున నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చిన విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తు చేసుకున్న భూమిలేని పేదలు లందరికీ ఏడాది రూ.12వేలు ఇవ్వాలని, గ్యాస్ సిలిండర్ 500 సబ్సిడీ వినియోగదారుల అకౌంట్లో జమ కావడం లేదు వాటిని జమ చేయాలని దానికి పాలకవర్గం ప్రభుత్వానికి తీర్మానం ద్వారా కోరాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వారికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి రావలసిన రూ 60 వేల బిల్లు వెంటనే చెల్లించాలని కోరారు.

# మల్లు కుటుంబ రిసెప్షన్ వేడుకకు భారీ ఏర్పాట్లు

### ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత



మధిర ప్రజా జ్యోతి ఈనెల ఐదున జరిగే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందినిల కుమారుడు సూర్య విక్రమ్ ఆదిత్య సాక్షిలా వివాహ రిసెప్షన్ వేడుకకు ఖమ్మం గ్రీన్ హిల్స్ (వైఎస్ఆర్ కాలనీ రోడ్) ఏరియాలో వేదిక ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.గురువారం మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం, కాంగ్రెస్ నేతలు సూర్యదేవర కోటేశ్వరావు,పులిబండ్ల చిట్టిబాబు,వెంకట నరసయ్య లు ఖమ్మంలో జరుగుతున్న భారీ రిసెప్షన్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ,రాష్ట్ర, జిల్లా నలమూరు నుంచి ప్రముఖులు భారీ స్థాయిలో ప్రజలు ఈ వేడుకకు హాజరుకానున్నారని తెలిపారు.ఎటువంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ట మరింత పెంచింది

వార్డు సభలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



మధిర ప్రజా జ్యోతి ప్రజలకు ఏ దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేనన్ని సంక్షేమ పథకాలు మన దేశంలో మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సంక్షేమ పథకాలు అందిస్తుందని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆమోదం కోసం నిర్వహిస్తున్న వార్డు సభ గురువారం మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లందులపాడులో జరిగింది.ఈ కార్యక్రమానికి వార్డు సూపర్వైజర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత జరిగిన సభలో మాట్లాడారు.పదేళ్ల క్రితం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అందించిం దని,రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత పాలకులు తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.మళ్లీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు,సన్న బియ్యం,రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత కరెంట్,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,తదితర సంక్షేమ పథకాలు అందిస్తోందని ఆమె అన్నారు.

ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా

ప్రపంచంలో ఏ దేశానికి ఏ రాష్ట్రానికి సాధ్యం కానీ రీతిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అనే మహాత్ర పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్లో అంకురార్పణం చేసింది అని తెలిపారు.ఈ పథకం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూన్ 2న ప్రారంభమవుతుందని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పథకం వర్తిస్తుందని అన్నారు.కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకుండా ఇందిరమ్మ జీవిత బీమా పథకం ద్వారా ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా సొమ్ము ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.ఈ పథకం తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒక వరంగా మారుతుందని,ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ట మరింత పెంచిందని చైర్మన్ సుజాత అన్నారు.అనంతరం వార్డు సభలో ప్రభుత్వ పథకాల జాబితాను అధికారులు చదివి ప్రజలకు వినిపించారు.పేర్లు లేని వారు కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

13

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి..

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**
కనీసం ఇల్లు కూడా లేని కటిక పేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. 99 రోజుల ప్రణాళిక గ్రామసభలలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని గురువారం 28, 30, 32 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు లేని వందలాది నిరుపేద కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ఎంతో కాలంగా కిరాయి ఇళ్లలోనే జీవనం సాగిస్తున్న కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఈ సమస్యపై సిపిఐ పార్టీ తరఫున పలు మార్లు ప్రభుత్వాలకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఈ సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడిగా మంత్రి ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు విషయంపై సానుకూల నిర్ణయం తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.అనంతరం ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు అంశంపై గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని సభను ఆయన కోరారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి దండి శ్రీజ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడ కంటి చిన్న వెంకటరెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ ఆయా వార్డుల మున్సిపాలిటీ నాయకులు , సిపిఐ అధ్యక్ష- కార్యదర్శులు , యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన గ్రామసభలు.

కారేపల్లి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించారు. అందులో భాగంగా సింగరేణి మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీలలో మండల అధికారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీల ప్రాంగణాలలో గ్రామపంచాయతీ సర్పంచుల అధ్యక్షతన, పంచాయితీ కార్యదర్శి, స్పెషల్ అధికారుల పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన, ప్రవేశపెట్టబోతున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాల గురించి స్పెషల్ అధికారులు ప్రజలకు వివరించారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే ఫిర్యాదులు ఇవ్వాల్సిందిగా ఫిర్యాదుల బాక్స్ లు ఏర్పాటు చేశారు. గ్రామాలలో ప్రజలకు ఏది అవసరమున్నదో వారి అవసరాల నిమిత్తం దరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రామ సభలలో ఎంపీడీవో పి. శ్రీనివాసరావు, ఎమ్మార్వో వై వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,ఎస్సై బైరు గోపి, గ్రామపంచాయతీల స్పెషల్ అధికారులు,సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొని గ్రామసభలను విజయవంతం చేశారు.



# అంశాలు ఎక్కువ....సమయం తక్కువ..!! అనాసాగారాం...నేలకొండపల్లి లో నిరసనలు.

**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :**
గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి ప్రణాళిక, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లటం వాటిపై ప్రజలను అవగాహన కల్పించటం కోసం ప్రభుత్వం గురువారం నిర్వహించిన గ్రామ సభలలో సమయం తక్కువ ఉండటంతో చాలా మంది నిరాశ చెందారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కీలకమైన గ్రామ సభ లను నిర్వహించారు. కాగా ప్రభుత్వం నిర్దేశించిన గ్రామ సభలలో దాదాపు 30 అంశాల పై సభ నిర్వహణ ఉంది. కానీ గంటన్నర లోపే ముగించాల్సి ఉంది. ఉదయం 10. గంటల నుంచి 11.30 వరకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర గీతం ఐదు నిమిషాలు, సీఎం సందేశం 10, ప్రభుత్వ శాఖల విజయాలు 15 నిమిషాలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లు చదవటం 15 నిమిషాలు, లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ 15 నిమిషాలు, ప్రజాప్రతినిధుల సందేశం 15 నిమిషాలలో గ్రామ సభ ను ముగించాల్సి ఉండటంతో హడావుడి గా ముగించారు. దీంతో ప్రజలు సమయం ఇవ్వలేదని నిలదీశారు. 'అనాసాగారం గ్రామ పంచాయతీలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం అధికారుల ను నిలదీశారు. నిరసన కార్యక్రమం చేపట్టారు. నేలకొండపల్లి సభలో వివిధ సమస్యల పై వివిధ పార్టీల మధ్య వివాదం చోటు చేసుకుంది. అరుపులు, కేకల మధ్య సభ ను ముగించారు. మండలం లో అన్ని పంచాయతీలలో గ్రామ సభలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్, ఇంటర్ విద్యాధికారి కె.రవిబాబు, ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ రాంప్రసాద్, ఏవో యం.రాధ, సర్పంచ్ వెంకటలక్ష్మి, వివిధ పార్టీల నాయకులు ఏటుకూరి రామారావు..కాసాని నాగేశ్వరరావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు. కె.వీ.రెడ్డి, కడియాల శరేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్య పై వివక్ష

బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు

నేలకొండపల్లి, ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :

రాష్ట్ర బడ్జెట్ 2026--27లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కాలేజీల్లో, యూనివర్సిటీల్లో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం విద్యపై 30% బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా మొక్కుబడిగా కేవలం 8.22 శాతం మాత్రమే కేటాయించి చేతులు జరుపుకున్నారు. తక్షణమే బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు. గుండెల్లో ఉన్న 9,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా, స్కాలర్షిప్ లకు నిధులు మంజూరు చేయకుండా కొత్తగా అంతర్జాతీయ స్థాయి అంటూ అంకెల గారడి చేస్తున్నారని విమర్శించారు. బడ్జెట్లో విద్యారంగానికి జరిగిన కేటాయింపులు చూస్తే ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంతటి చిత్తశుద్ధి ఉందో




అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా ఈ బడ్జెట్ ఉందని బొడ్డు బాబురావు దుయ్యబట్టారు.

# గురువారం, శుక్రవారం ఖమ్మం పట్టణములు కతోలిక సంఘం ఆధ్వర్యంలో భారీ సిలువ పాటుల ప్రదర్శన

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈరోజు ఖమ్మం నాయుడుపేట బిషప్ హౌస్ లో కార్యక్రమాన్ని ప్రెస్ మీట్ లో కతోలిక బిషప్ శ్రీశ్రీశ్రీ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సమాధానము కలగాలని తన త్యాగము ద్వారా ,శాంతి కరుణ ద్వారా దైవత్వాన్ని మానవ తత్వముగా మార్చుకొని మానవుల రక్షణ కోసము బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తపించి వారికి అనేక దేవుని దీవెనలు ఆశీర్వాదాలు పంచడానికి వచ్చి ఈ లోకం చే తిరస్కరించబడి చివరికి మానవాళి రక్షణ కోసం సిలువను మోసిన ఏసుప్రభు శిలువ పాటుల మరణాన్ని సాదృశ్యంగా తీసుకుని,ప్రపంచవ్యాప్తంగా గుడ్ ఫ్రైడే అనగా మానవాళి రక్షణ కోసం ఒక దైవ కుమారు మరణించిన విధానాన్ని కొనియాడుతూ ఖమ్మం పట్టణములు పాత బస్టాండ్ దగ్గరలో గల చర్చి వద్ద నుండి జెడ్పీ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా కొత్త బస్టాండ్ మీదుగా కరుణగిరి వరకు ఈ యొక్క ఏసు పాటులను ప్రార్థిస్తూ అనేక వేల మందితో పెద్ద ఎత్తున ప్రదర్శన ఉంటుందని వారు ఈ సందర్భంగా వివరించారు కావున క్రమశిక్షణాయతముతో ప్రార్థన పరంగా జరిగే కార్యక్రమం కు, ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగము పోలీసు యంత్రాంగము సహకరించాలని, క్రైస్తవులు చేసే ఈ యొక్క ప్రార్థనలు మానవాళి రక్షణ కోసమే అని వారు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ్ ఫాదర్ గోవా శౌరయ్య ,ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఐజాక్ ,జాన్ మజ్ను చర్చి విచారణ గురువులు ఫాదర్ సురేష్ గిరి ప్రసాద్ నగర్ చర్చి విచారణ గురువులు ఫాదర్ జేసు రాజు బిషప్ సెక్రెటరీ ఫాదర్ విజయ్ సంఘస్తులు పాల్గొన్నారు.



## శీతల గడ్డంగిని తనిఖీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర ప్రజా జ్యోతి**
స్థానిక షణ్ముఖ కోల్డ్ స్టోరేజ్ ను ఏఎంసీ సెక్రెటరీ కె చంద్రశేఖర్ తో కలిసి స్టోరేజ్ ను ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు గురువారం పరిశీలించారు. అనంతరం స్టోరేజ్ మేనేజర్ తో స్టోరేజ్ లో ఉన్నటువంటి సరుకు వివరాలు, రైతులు వివరాలను వారి యొక్క నిల్వ ఉంచారు గత సంవత్సరం సరుకు ఎంత ఉంది,ఈ సంవత్సరం సరుకు ఎంత నిల్వ ఉంది, మొత్తం స్టోరేజ్ కెపాసిటీ ఎంత,సరుకు నిల్వ ఉంచే విధానం,ఇన్సూరెన్స్ చేసే విధానం తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.గత నెలలో జరిగిన ప్రమాధాన్ని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ఫైర్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ బండారు నరసింహారావు సూచించారు.

## కారేపల్లిలో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి



**కారేపల్లి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల తహసిల్దార్ కార్యాలయంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. తురుష్క సైనికుల ఆగడాలపై తిరుగుబాట్లు తో ప్రారంభించిన సర్దార్ పాపన్నగౌడ్ భూస్వాములు, జమిదార్లకు వ్యతిరేకంగా కులమతాలకు అతీతంగా పోరాడారన్నారు. పాపన్న ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులైన డాక్టర్లు ను ఆశీర్వదించిన మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి

**చింతకాని మర్చి 02ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ఇటీవల బదిలీ అయిన ఎదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి (చిన్నమండవ తూమాటి సత్తిరెడ్డి కూతురు) విజయలక్ష్మి దంపతుల కుమారుడు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి (ఖమ్మం కు చెందిన డిఈ నందగిరి వీరస్వామి, లక్ష్మీ కుమారిల ఏకైక కుమార్తె) డాక్టర్ శ్రీతేజ ల (ఖమ్మం ఎమ్ ఎమ్ ఆర్ గార్డెన్స్ లో గురువారం జరిగిన) వివాహము కార్యక్రమంలో వధూవరులను మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ గ్రామఉప సర్పంచ్ అంబటి శరత్, నాయకులులి మడుపల్లి భాస్కర్, సామినేని అప్పారావు, ఆలస్యం బసవయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, మంకెన రమేష్, కొమ్మినేని వెంకటేశ్వరావు, జర్నలిస్టులు చావ అరుణ్ కుమార్, నన్నక అప్పారావు, చిట్టూరి నరేష్, వాసిరెడ్డి శ్రీహరి, అలవాల వెంకటేశ్వరరావు(ఎవి ) తదితరులు పాల్గొన్నారు.



# యస్.బి.ఐ.టి. లో విజయవంతమైన బ్లడ్ డొనేషన్ క్యాంప్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాలలో ఈ నెల 3, 4 తేదీలలో నిర్వహిస్తున్న ఆరోహన్, కళాశాల వార్షికోత్సవంలో భాగంగా గురువారం నిర్వహించిన మెగా బ్లడ్ డోనేషన్ క్యాంప్ విజయవంతం అయ్యింది.సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ రక్త దాన శిబిరాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి స్వయంగా రక్తదానం చేసి ప్రారంబించారు. తొలుత అతిథులు జ్యోతిప్రజ్వలన కావించి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి.యమ్. అండ్ హెచ్.ఓ. రామారావు మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానం చేయడమేనని అన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వల్ల ప్రాణాలు నిలబడతాయని తెలిపారు. ఒక రక్తం ప్యాకెట్ తో ముగ్గురు వ్యక్తులను కాపాడవచ్చని తెలిపారు. 60 సంవత్సరాలలోపు వారు ప్రతిఒక్కరు రక్తదానం చేయడానికి అర్హులేనన్నారు. ఒక ప్యాకెట్ రక్తంతో ముగ్గురు వ్యక్తులను బతికించవచ్చునని తెలిపారు.యువత 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం తయారై ఆరోగ్యవంతులుగా మారతారని వివరించారు. అయితే రక్తదానం చేసే సందర్భంలో రకరకాల అపోహలు తమ దృష్టికి వచ్చాయని అవి కేవలం సత్యదూరం అని యువత ఎటువంటి అపోహలను నమ్మకుండా ప్రతి 3 నెలలకు ఒకమారు రక్తదానాన్ని ఒక ఉద్యమంలా చేయాలని పిలుపునిచ్చారు. కొత్త రక్తం వచ్చినప్పుడు బి.పి., షుగర్ వంటి రోగాలు దరిచేరకుండా ఉండే అవకాశం ఉందన్నారు. దీనిని గుర్తించి యువత రక్తదానం చేయడంతో పాటు ఇతరులలో అవగాహానా పెంపొదించి రక్తదానం చేసేలా పాటుపడాలన్నారు.అనంతరం సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్ధులు సేవాభావంలో ముందుంటారన్నారు. దీనిలో బాగంగా కరోనా వంటి మహ్మామారితో పాటు ఖమ్మం నగరం వరదలలో మునిగిన సందర్భంగా వారు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. అదే విధంగా కళాశాల




ఆరోహన్ సందర్భంగా పలు మానసిక,వృద్దుల అశ్రమాలలో అన్నదానం చేసినట్లు వివరించారు. సామాజిక స్పృహతో సేవాభావంతో ముందుకు సాగుతున్న తమ విద్యార్ధులు ఎంతో గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులోను తాము ఇటువంటి సేవాకార్యక్రమాలు విస్తృతంగా చేపడతామన్నారు. దీని కోసం తమ కళాశాలో ఒక టీమ్‌ను ఏర్పాటుచేసినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం సుమారు 100 మంది విద్యార్ధులు రక్తదానం చేసి ఆ రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్‌కు అందచేసారు. కాగా రక్తదానం చేసిన సదరు యువతను అతిధులతో పాటు కళాశాల యాజమాన్యం, అద్యాపకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.యస్. డా రాజశేఖర్,ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా రాజేశ్వర్, ప్రముఖ వైద్యులు నరేందర్, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ యన్. సందీప్, కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య, ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి.శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## కోమట్ల గూడెం గ్రామంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక గ్రామసభ విజయవంతం

**చింతకాని ఏప్రిల్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధి:**

చింతకానిమండల పరిధిలోని కోమట్ల గూడెం గ్రామంలో గురువారం నాడు తెలంగాణలో 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏప్రిల్ 2, 2026 న గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టెక్నికల్ అసిస్టెంట్ వై . కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఉపాధి హామీ పథకం

గ్రామీణ పేదల జీవనోపాధిని పెంచడం మరియు సుస్థిరమైన ఆస్తులను సృష్టించడం. ఈ పథకం ద్వారా గేదెల షెడ్లు / కోళ్ల షెడ్లు /నీటి సంరక్షణ, చెట్ల పెంపకం, భూమి అభివృద్ధి మరియు వ్యవసాయ అనుబంధ పనులు వంటి పనులు చేపడతారు. గ్రామ సర్పంచ్ పరిశుద్ధ రావు మాట్లాడుతూ.. పల్లె ప్రకృతి వనం గ్రామం ఘట్టంలో ఉన్నది కొందరు స్థానికులు దాన్ని పల్లె ప్రకృతి భూమిని ఆక్రమించుకున్నారు. దీని గ్రామ పంచాయతి తీర్మానం చేసి మన పల్లె ప్రకృతి వనం మన ఊరికి చెందే విధంగా గ్రామస్థుల ఐక్యంగా పోరాడి పల్లె పకృతి వనం మన గ్రామానికి ఉండే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. బత్తిల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మన గ్రామంలో బీసీ కాలనీలో డ్రైనేజీ కాలవలు మరియు సిసి రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని ఈ గ్రామ సభ ద్వారా సర్పంచికి విన్నవించారు. గ్రామ సెక్రెటరీ



రాధా రాణి మాట్లాడుతూ మన గ్రామంలో ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి మరియు కొత్త పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు అప్లై చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండూరు పరిశుద్ధ రావు, గ్రామ సెక్రెటరీ రాధా రాణి, వై కృష్ణయ్య, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక గ్రామసభ విజయవంతం

**చింతకాని ఏప్రిల్ 02 ప్రజాజ్యోతి ప్రతినిధి:**

ఈరోజు ఉదయం 10:00 గంటలకు ఖమ్మం జిల్లా చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ గ్రామసభకు గౌరవ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు అధ్యక్షత వహించారు.లి

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా స్పెషల్ ఆఫీసర్ జి. ప్రశాంత్ పాల్గొన్నారు.

అలాగే ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి , వైద్య శాఖ నుండి,అంగన్వాడీ కేంద్రం,నుండి ఆశవర్కర్, హై స్కూల్ హెడ్మాస్టర్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు, వివిధ సంక్షేమ పథకాలు, 99 రోజుల కార్యచరణ (ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక) గురించి గ్రామ ప్రజలకు వివరంగా తెలియజేశారు.

అదేవిధంగా గ్రామంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు మరియు భవిష్యత్ కార్యాచరణపై గ్రామసభలో చర్చించి పలు కీలక తీర్మానాలు ఆమోదించారు.

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపించాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పాన్ని ఈ గ్రామసభ మరోసారి స్పష్టం చేసింది



## ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారి వెంకటేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన బజ్జారి రమణారెడ్డి



**ప్రజా జ్యోతి ఖమ్మం టౌన్**

ఖమ్మం జిల్లా ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన మంగళంపూడి వెంకటేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్ట్ మెయింటినెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు. ఈ సందర్భంగా జిల్లా నాయకులతో తన అనుభవాలను భవిష్యత్తులో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మెలకువల గురించి సిబ్బందికి క్షుణ్ణంగా సవివరంగా తెలియజేయడం జరిగినది అదేవిధంగా సిబ్బంది ఎదుర్కొంటున్న ఎలాంటి పెండింగ్ పనులు ఉన్న తన ఆఫీసులోనే కాకుండా ఇంటి తలుపు తట్టిన చేయటానికి సిద్ధంగా ఉన్నట్టు జిల్లా నాయకుల ముందే వారి హర్షద్వానాల మధ్య ప్రకటించిన నూతన చీఫ్ ఇంజనీర్ మంగళ పుడి వెంకటేశ్వర కి అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జారి రమణారెడ్డి,ప్రధాన కార్యదర్శి సోమపొంగు శ్రీనివాస్, కోశాధికారి ఈశ్వర్, అసోసియేట్ ప్రెసిడెంట్ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాటి మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వాసు దేవరాజు, సటు వెంకటేశ్వర్లు, మెహబూబా సహాయ కార్యదర్శి నరసింహారావు, అర్జున్, ఆఫీస్ ఇంచార్జ్ సూరిబాబు ,జిల్లా నాయకులు నరసింహ, గురుస్వామి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

# భూధార్ కార్డు కోసం భూముల సర్వే

### రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాపు జత
### మండలంలో నేటి నుండి అమలుకు శ్రీకారం

**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి చట్టం అమలు చేసేందుకు కూసుమంచి మండలంను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేశారని తహాశీల్దారు సైదులు తెలిపారు.సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి భూభారతి పోర్టల్లో అప్లోడ్ చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేవరకు ప్రతి దశలో రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ఎస్ఎంఎస్ అలర్ట్స్ పంపిస్తారని చెప్పారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూములకు సంబంధించి క్రయ, విక్రయ దారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇక్కడ ప్రతి సర్వే మ్యాప్ (ఎల్పీఎం) యూనిక్ నెంబర్తోపాటు ప్రతి సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్ కూడా ఇస్తామని వెల్లడించారు. రైతులు దరఖాస్తు చేసుకున్న తర్వాత సర్వే నిర్వహించడానికి అవసరమైన 16 మంది సర్వేయర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాము, జ్యోతి, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

